



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
గురువారం 17 జులై 2025 పేజీలు 8



## దళారీ వ్యవస్థను
# సహించేది లేదు..

- రైతుబజార్లలో అవకతవకల ఆనవాళ్లు కనిపిస్తే కఠిన చర్యలు
- పూర్తి పారదర్శకతతో వినియోగదారులకు సేవలందించాల్సిందే
- గాంధీనగర్ రైతుబజార్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 16, మేజర్ న్యూస్ :** రైతుబజార్లలో దళారీ వ్యవస్థతో పాటు ఎలాంటి అవకతవకల ఆనవాళ్లు కనిపించినా సహించేది లేదని.. పూర్తి పారదర్శకతతో వినియోగదారులకు రైతు బజార్లు సేవలందించాల్సిందేనని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. బుధవారం ఉదయం కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ గాంధీనగర్ సాంబమూర్తి రోడ్డు రైతు బజార్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయల విక్రయ స్టాళ్లను పరిశీలించి, ధరల పట్టికలను పరిశీలించారు. వినియోగదారులతో మాట్లాడి రైతు బజారు ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టేట్ అధికారి విధుల్లో లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. దివ్యాంగ కేటగిరీలో ఓ వ్యక్తికి మిగతా 2లో

### వైసీపీ ఎమ్మెల్యే జగన్‌కు హత్య రాజకీయాలు
# అలవాటు

### జగన్ అంటే ఒక విధ్వంసం, వినాశనమంటూ మండిపడ్డ ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** వైసిపి జగన్ తన పాలనలో ఎనాడు ప్రజల అభివృద్ధి గురించి సంక్షేమం గురించి పట్టించుకోలేదు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా ముందువెళ్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై వైసిపి ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి విమర్శలు చేయటం విడ్డూరంగా వుందంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్ర స్థాయిలో వైసిపి ఎమ్మెల్యే జగన్ రెడ్డిపై మండిపడ్డారు. ఎంపీ కేశినేని శివనాథ్ తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా వున్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న ప్రజాప్రతినిధులకు, నాయకులకు ప్రజలు ఎన్డీయే కూటమి పాలనపై వారి ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వైసిపి ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి 2

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి







### రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నియోజకవర్గంలో చదువుకున్న యువతీ యువకులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులు లేకుండా రూపుమాపుతానని, వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం ఉదయం నగరంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి వివిధ కంపెనీల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నైపుణ్యాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఇందుకోసం మంత్రులతో ఏర్పాటుచేసిన సబ్ కమిటీలో తాను కూడా సభ్యులుగా ఉన్నానని, ప్రతి మంత్రివర్గ సమావేశం జరిగిన తర్వాత తాము నైపుణ్యాల అభివృద్ధి ఏ విధంగా చేయాలి, ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పించాలి అనే అంశాల పైన చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 1994లో ఒక విజన్ డాక్యుమెంట్ 2020 తయారుచేసి కంప్యూటర్ సాఫ్ట్వేర్ సంస్థతో అనుసంధానమై హైదరాబాదులో హైటెక్ సిటీ ని నిర్మించారన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన మనవాళ్లు ఐటి నిపుణులుగా ఉన్నారన్నారు.యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి 2014-19 లో రాష్ట్ర ముఖ్యమంత్రి నైపుణ్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారన్నారు. ఇకపై మచిలీపట్నం నియోజకవర్గంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని నిరుద్యోగ మిగతా 2లో...

## (మొదటిపేజీ తరువాయి)




### దళారీ వ్యవస్థను సహించేది లేదు..

స్టాల్‌ను కేటాయించగా ఆ స్టాల్‌లో వేరొకరు ఉండటంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను నిర్దేశ రేట్ల ప్రకారం అందించాలని, స్టాళ్ల నిర్వాహకులు వినియోగదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. ఎవరికి కేటాయించిన స్టాళ్లను వారే నిర్వహించాలని, మధ్యవర్తులు, దళారులు తిష్ట వేస్తే సహించేది లేదని, రైతు బజార్ల స్ఫూర్తికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్టాల్‌ను ఏ కేటగిరీ కింద కేటాయించారు? ఎవరికి కేటాయించారు? తదితర వివరాలుతో కూడిన బోర్డును స్టాల్‌లో ప్రదర్శించాల్సిందేనని, కూరగాయల ధరల వివరాల బోర్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం కనిపించినా, రైతు బజార్ల సేవల విషయంలో పారదర్శకత లోపించినా ఎస్టేట్ అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రైతు బజార్లు లోపల, బయట ఎక్కడ పాలిథీన్ సంచులు కనిపించినా అందుకు ఎస్టేట్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, వినియోగదారులు క్లాత్ లేదా జ్యూట్ బ్యాగులు ఉపయోగించేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ విచ్చలవిడి వినియోగంతో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలుగుతుందని, ప్లాస్టిక్ వినియోగం దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు.

### వైసీపీ ఎమ్మెల్యే జగన్‌కు హత్య రాజకీయాలు అలవాటు

తన ఉనికి కోసం ఐదు రోజులకొకసారి ప్రెస్ మీట్ పెట్టడం అలవాటు మారిందని ఎద్దేవా చేశారు. గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ లను ప్రోత్స హిస్తూ, క్రికెట్ బెట్టింగ్ ఆడి చనిపోయిన వ్యక్తులను పరామర్శించటానికి వెళుతున్న జగన్ ను ప్రజలు ఛీ కొట్టడానికి రెడీ వున్నారన్నారు. జగన్ అంటే ఒక విధ్వంసం, వినాశనం అని ప్రజలకి బాగా అర్ధమైందని, అందుకే జగన్ రెడ్డి జీవితంలో అధికారంలోకి రాకూడదనే 11 సీట్లతో తీర్పు ఇచ్చార న్నారు.. ఈ సారి జగన్ కి ఆ 11 సీట్లు కూడా ఇవ్వకుండా ప్రజలు బుద్ధి చెప్పటానికి రెడీగా వున్నారని తెలిపారు. ఎమ్మెల్యే జగన్ కు హత్య రాజకీ యాలు చేయటం బాగా అలవాటని, అందుకే హింసను ప్రేరేపించే విధంగా వైసిపి నాయకులు, కార్యకర్తలను ప్రోత్సహిస్తున్నాడన్నారు. ఇటీవల మామిడి రైతుల పరామర్శ అంటూ మామిడికాయలను ట్రాక్టర్స్ తో తొక్కించి రైతుల ను అవమానపర్చాడన్నారు..జగన్ ఏ పరామర్శకు వెళ్లిన దౌర్జన్యం, విధ్వం సం కార్యక్రమాలే చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రెస్ మీట్‌లకే పరిమి తం అయిన ఎమ్మెల్యే జగన్ కు ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా వున్నారని తెలిపారు.

### రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ అన్నారు. చల్లపల్లి మండలం మంగళాపురంలో వ్యవసాయశాఖ ద్వారా రైతులకు పొలంగట్లపై చల్లుకునేందుకు నూరుశాతం రాయితీపై కంది విత్తనాల పంపిణీ కార్యక్రమం ఏఎంసీ చైర్మన్ చేతులమీదుగా బుధవారం జరిగింది. ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ, మండలంలో రైతులు పొలం గట్లపై కంది విత బినాలు చల్లుకునేందుకు నాలుగు క్వింటాళ్లు విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతుల కోసం అం దుబాటులో ఉన్న పథకాల గురించి, యాంత్రీకరణ గురించి తెలియచేశారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్కార్డు, పట్టాదారు పాసుపుస్తకం నకలుతో సంబంధిత రైతుసేవాకేంద్రానికి వెళ్లాల్సిందిగా కోరారు. గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, ఏవో కె. మురళీకృష్ణ, రైతు ప్రముకులు పరుచూరి కమలాకరరావు, వీఏఏ జి. లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

యువతీ యువకులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్న ఉద్యోగాలు లేదా వ్యాపారాలని మానుకోకుండా అందులో చేరి మెలకువలు నేర్చుకుని పెద్ద అవకాశాలు పొందాలన్నారు.నేడు ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఆహారానికి సంబంధించిన ఆర్డర్ పెట్టుకోవాలంటే స్విగ్గి ని ఆశ్రయిస్తున్నారని, దాని రూపకర్త మన ఉయ్యూరు నివాసి హర్ష అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. నేటి యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, ముఖ్యమంత్రి పిలుపు మేరకు మైక్రోసాఫ్ట్ సంస్థ క్వాంటం లెబరేటరీ నెలకొల్పేందుకు ముందుకు వచ్చిందన్నారు. మచిలీపట్నం నగరాన్ని ఒక ఆదర్శవంతమైన నగరంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు. 2026 జూన్‌డిసెంబర్ నాటికి మచిలీపట్నం ఓడరేవు నిర్మాణం పూర్తయి రవాణా రాకపోకలు మొదలవుతాయన్నారు. ఓడరేవు అనుబంధంగా పలు ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. యువత ఖాళీగా ఉండి సమయం వృథా చేయరాదని తెలియజేశారు. గోవా షిప్పింగ్ కంపెనీ వారు ఓడల నిర్మాణానికి స్థలం కావాలని కోరుతూ ముఖ్యమంత్రితో ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చారన్నారు. తద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. సింహాద్రి టిఎంటి, వైజాగ్ వారు 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి 1000 ఎకరాల స్థలం కావాలని కోరారన్నారు. మచిలీపట్నం ఓడరేవు, మంగినపూడి బీచ్, జాతీయ రహదారులు, విమానాశ్రయం వంటి పలు రకాల సదుపాయాలు ఉన్నందున రానున్న రోజుల్లో మచిలీపట్నానికి మంచి భవిష్యత్తు రాబోతుందన్నారు. అక్టోబర్ 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర జాతీయ కళాశాలకు వచ్చారని ఆ సమయంలో సమీపంలో చెత్తాచెదారాలను తొలగించి చెత్త లేకుండా చేయాలని సూచించారన్నారు. రానున్న అక్టోబర్ 2 తేదీ నాటికి ఈ ప్రాంతంలో చెత్తాచెదారం లేకుండా తొలగించి మంచి పార్కు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.ఆంధ్ర జాతీయ కళాశాలకు పూర్వవైభవం రాబోతోందని, ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ గా తీర్చిదిద్దేందుకు రీసెర్చ్ సెంటర్ ను నెలకొల్పేందుకు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఒక చిన్న ఆలోచన చాలా మార్పులకు నాంది పలుకుతుందన్నారు. మంగినపూడి బీచ్ ఉత్సవం ద్వారా పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయని ప్రపంచానికి తెలిసిందన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి ఒక సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారుచేసి స్వదేశీ దర్శన్ నిధులు పొందుట కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. గనుల శాఖలో కూడా చాలా పరిశోధన అవకాశాలు ఉన్నాయని, ఒక క్రిటికల్ మినరల్ పార్క్ మచిలీపట్నంలో ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఖనిజాలను ప్రాసెస్ చేసి విదేశాలకు పంపడం, విదేశాల నుండి ముడి సరుకులు తెప్పించడం వంటి ప్రక్రియను 20 నుంచి 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్నామని తద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయన్నారు. యువతీ యువకులు ఎలాంటి అధైర్యం పడవద్దని, ధైర్యంగా సమాధానాలు చెప్పి ఉద్యోగాల్లో చేరాలన్నారు. సీ. డాప్ ద్వారా ఎంట్రప్రేన్యూర్ ఎం ఎస్ ఎం ఈ రుణాలను ఇవ్వడానికి చాలామంది ముందుకు వస్తున్నారని, ఇందుకోసం వారు పెద్ద ఎత్తున శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని, గోల్డ్ కవరింగ్, సముద్ర తీరంలో కలుపు తీయడం, గుర్రపు డెక్క నుండి నారు తీసి టోపీలు, బుట్టలు అల్లకము వంటి ఎం ఎస్ ఎం ఈ లు రాబోతున్నాయన్నారు. ఒక చిన్న ఆలోచన చాలా మార్పులకు నాంది పలుకుతుంది అన్నారు. నిరుద్యోగ యువతులకు యువతీ యువకులకు నిరంతరం శిక్షణ తరగతులు నిర్వహించనున్నామన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ జాబ్ మేళా సద్వినియోగం చేసుకొని నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహణకు ఎంతగానో కృషి చేసిన మంత్రి కొల్లు రవీంద్ర అభినందనీయులన్నారు. జిల్లా కలెక్టర్ డీకే



బాలాజీ మాట్లాడుతూ జాబ్ మేళా కేవలం ఉద్యోగాలు ఇచ్చే మేళా కాదని జీవితాన్ని ఇచ్చే సమ్మేళనం అని అభివర్ణించారు. జీవితం ఎల్లప్పుడూ ఒక సవాలుగా స్వీకరించాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మచిలీపట్నం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జాబ్ మేళా ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అభినందనీయులన్నారు. ఏదైనా ఒక కంపెనీలో చేరాక జీతం పొందడమే కాకుండా అక్కడి పరిస్థితులను గమనించి అనుభవాన్ని గడించాలన్నారు. లలిత జ్యువెలర్స్ అధినేత కిరణ్ కుమార్ నిరుపేద కుటుంబంలో పుట్టి చెన్నై వెళ్లి అక్కడ ఓ స్వర్ణకారుడు వద్ద కూలిగా చేరి తదుపరి చిన్న వ్యాపారం చేసుకుంటూ అంచలంచలుగా ఎదిగి దక్షిణ భారతదేశంలో పై స్థాయికి చేరుకున్నారన్నారు. చిన్న ఉద్యోగమని, దూరం వెళ్లాలని భావించకుండా అందులో చేరాక అక్కడ ఉన్న నెట్వర్క్ తో, పరిజ్ఞానంతో తర్వాత మంచి వ్యాపారం మొదలుపెట్టి వ్యాపారవేత్తలుగా కూడా అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో కొన్ని పరిమితులు ఉంటాయని అదే ప్రైవేటు రంగంలో అయితే ఆకాశమే హద్దుగా ముందుకు సాగ సాగవచ్చున్నారు. ఏ కంపెనీలో అయినా నమ్మకంతో కష్టపడి పని చేస్తే ఎవరూ వదులుకోవడానికి ఇష్టపడరన్నారు. జాబ్ మేళాకు పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు వచ్చారని వారి అనుభవాలను, అవకాశాలను, వ్యక్తిత్వం మార్చుకోవడానికి ఎంతోగానో తోడ్పడుతుందన్నారు.అవకాశాలు వచ్చినప్పుడు దానిని సద్వినియోగం చేసుకొని విజయ పథాన ముందుకు సాగాలన్నారుఇప్పుడు ఉద్యోగాలు వెతుక్కుంటూ వచ్చిన మీరందరూ భవిష్యత్తులో ఉద్యోగాలు ఇచ్చే వ్యాపారవేత్తలుగా తయారు కావాలని అందరికీ మంచి జరగాలని శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రతిరోజు ఏదో ఒక మంచి అభివృద్ధి కార్యక్రమం జరుగుతోందని నేడు నిరుద్యోగ యువతీ యువకులకు పెద్ద ఎత్తున జాబ్ మేళా, రేపు ఈనెల 17వ తేదీ గురువారం కరగ్రహారంలో 46 ఎకరాల్లో నూతనంగా నిర్మించనున్న పోలీస్ శిక్షణ కేంద్రానికి శంకుస్థాపన జరగబోతుందని అందులో రాష్ట్ర హోం మంత్రివర్యులు, డీజీపి, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు.ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు ఇచ్చేందుకు 31 కంపెనీలు రావడం చాలా సంతోషదాయకమన్నారు. ఒకప్పుడు ఉద్యోగాలు వెతుక్కుంటూ అభ్యర్థులు వెళ్లేవారని, నేడు అభ్యర్థుల దగ్గరికి ఉద్యోగాలు ఇస్తామంటూ చాలా పెద్ద కంపెనీలు రావడం ఆనందదాయకమన్నారు.యువత ప్రతి కంపెనీ వివరాలు, నిబంధనలు అడిగి తెలుసుకుని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సి డాప్ జేడియం సుమలత, జిల్లా ఉపాధి కల్పనాధికారి విక్టర్ బాబు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, జిల్లా నైపుణ్యాల అభివృద్ధి అధికారి నరేష్ కుమార్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ లలిత, మెప్మా పీడీ సాయిబాబు, మార్కెటింగ్ శాఖ ఏడి నిత్యానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ పలువురు నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

### చెవిలో పువ్వు చేతిలో చిప్ప పెట్టుకొని కార్మికులు నిరసన




**నందిగామ, జులై 16, మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ సెంటర్లో చెవిలో పువ్వు చేతిలో చిప్ప పెట్టుకొని బుధవారం నిరసన తెలిపారు. నందిగామ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు నాలుగో వ రోజు సమ్మె ఉదృతం చేశారు. ఈ సందర్భంగా సి ఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్, మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ నాయకులు పరిమి రవి, తానూరి శ్రావణ్ కుమార్, దారెల్లి అశోక్ కుమార్, కండెల శ్రీను, మార్కపూడి దాసు, బ్రహ్మం, తమ్మవరపు బాల్, అనంద్, కే బేబీ పాల్గొన్నారు.

### మీడియేషన్ ద్వారా కేసుల పరిష్కారం




**గన్నవరం, జూలై 16, మేజర్ న్యూస్ :** మీడియేషన్ ద్వారా కేసులు పరిష్కారం అవుతాయని మండల లీగల్ సర్వీస్ చైర్మన్ సీనియర్ న్యాయమూర్తి అరుణశ్రీ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం గన్నవరం సబ్ కోర్టు నుండి వెంకటేశ్వర ఐటిఐ వరకు మీడియేషన్ ద్వారా కేసులు పరిష్కారం పై అవగాహన కోరకు బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం బార్ అధ్యక్షులు సుబ్రమణ్యం, న్యాయవాదులు సతీ సక్కుబాయి, మూర్తి, భగీరథి, ప్రకాష్, రమేష్, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కియా తొలి స్వదేశీ తయారీ కియా కారెన్స్ క్లావిస్ ఈవీ ఆవిష్కరణ



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ మాస్ ప్రీమియం ఆటోమేకర్ అయిన కియా ఇండియా, ఈరోజు తన మొట్టమొదటి మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రిక్ వాహనం, కారెన్స్ క్లావిస్ ఈవీ ని విడుదల చేసింది. దీని ధర రూ. 17.99 లక్షల నుండి ప్రారంభమవుతుంది. కాబోయే ఈవీ కస్టమర్ల అభివృద్ధి చెందు తున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన కార్నెస్ క్లావిస్ ఈవీ, స్థోమ త విషయంలో రాజీ పడకుండా స్థలం, తెలివితేటలు, సరళత్వం ప్రత్యేకమైన మిశ్రమాన్ని అందిస్తుం ది. స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో సుదీర్ఘ రోడ్ ట్రిప్ అయినా, త్వరిత వారాంతపు విహారయాత్ర అయినా, లేదా సాధారణ నగర ప్రయాణం అయినా, కార్నెస్ క్లావిస్ ఈవీ అన్నింటినీ సులభంగా నిర్వహించడానికి నిర్మించబడింది. దీని సమగ్ర డిజైన్, సాటిలేని పనితీరు ఎంపిక చేసిన కొద్దిమందికి మించి ఎలక్ట్రిక్ మొబిలిటీని అందరికీ అందించాలనే కియా ఆశయాన్ని ప్రతిబింబిస్తుంది, ఇది తెలివైన, పర్యావరణ అనుకూల, మరింత ఆచరణాత్మక డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికీ వాహనంగా మారుతుంది. ఈ ప్రకటనపై కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గ్వాంగు లీ మాట్లాడుతూ, "ఆవిష్కరణ, సుస్థిరత్వం, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల అవసరాలను లోతుగా అర్థం చేసుకోవడం ద్వారా ఎలక్ట్రిక్ మొబిలిటీ భవిష్యత్తును నడిపించడానికి మేం కట్టుబడి ఉన్నాం అన్నారు. సంవత్సరాలుగా, మేం బలమైన ప్రపంచ ఈవీ పోర్ట్‌ఫోలియోను నిర్మించాం, ఆ నైపుణ్యాన్ని భారతదేశానికి తీసుకురావడానికి గర్విస్తున్నాం అన్నారు. కారెన్స్ క్లావిస్ ఈవీ ఈ ప్రయాణంలో తదుపరి దశను సూచిస్తుంది. ఇది మూడు ప్రధాన స్తంభాలపై నిర్మించబడిందని, నిరూపితమైన ప్రపంచ ఈవీ సాంకేతికత, డ్రైవింగ్ అనుభవాన్ని సులభతరం చేసే అధునాతన లక్షణాలు, మొబిలిటీ, సరళత్వం, కలిసి ఉండడం అనే మా ప్రత్యేకమైన తత్వశాస్త్రం అని, భారతదేశ మొట్ట మొదటి ఎలక్ట్రిక్ ఆర్ వీ అయిన కియా కారెన్స్ క్లావిస్ ఈవీ ఆశయం, కలిసి ఉండే దేశం కోసం ఆలోచనాత్మకంగా నిర్మించబడిందని చెప్పారు.




## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన్ కే వాక్ ర్యాలీ

**నందిగామ, జులై 16, మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మధ్య వర్తృత్వం -మన దేశం అనే నినాదంతో నందిగామ కోర్టుల ఆవరణము నుండి నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1 కే వాక్ ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మీడియేషన్ ద్వారా కక్ష దారులకు సత్వరం న్యాయం జరిగేం దుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, అందులో భాగంగా కొంతమంది న్యాయవాదులకు మీడియేషన్ ట్రైనింగ్ ఇచ్చి వారి ద్వారా వివిధ కేసుల్లో ఇరువర్గాలను పిలిపించి వారికి సరియైన రీతిలో చెప్పి వారి యొక్క కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునేటందుకు ఇది ఒక ఉత్తమమైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, బార్ ట్రెజరర్ మాదుగుల స్టాలిన్ బాబు, లైబ్రరియన్ షేక్ అజాద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చావలి సాంబశివరావు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ తాడేపల్లి కాంతారావు, సీనియర్ జూనియర్ న్యాయవాదులైన కన్నె గంటి జీవరత్నం, మట్ట ప్రసాద్, షేక్ సైదా, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నంద్రు శ్రీరామ్మూర్తి, చెరుకుమల్లి రామారావు, కొమినేని మౌలేశ్వరావు, బొబ్బి ళ్ళ పాటి భాస్కరరావు, గుడిశ సుమన్, బొమ్మిశెట్టి ఫణి కుమార్, గుర్రాల వెంక టరత్నం, ముల్లపాటి అశోక్, శెట్టి వెంకటేశ్వరరావు, మీడియేషన్ న్యాయవాదులు, పెనల్ అడ్వకేట్స్, వాలంటీర్స్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు, అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించిన్నారు.

## రోడ్డు ప్రమాదంలో 7 గురికి గాయాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండలి పరిదిలోని పులిగడ్డ 216 జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం ఏడుగురికి గాయాలు అయ్యాయి. సేకరించిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం కోడి గుడ్ల లోడుతో ట్రక్కు ఆటో రేపల్లె నుండి పులిగడ్డ వైపు వస్తుండగా మోపిదేవి సుబ్బారాయుడని దర్శించుకుని తిరిగి రేపల్లెకి ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఆరుగురు కి స్వల్పంగా ఒకరికి తీవ్రంగా గాయాలయ్యాయి. హుటా హుటీనా 108 లో ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి తీవ్ర గాయాలైన వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం తరలించారు. పులిగడ్డ 216 జాతీయ రహదారిపై సరైన రక్షణ ఏర్పాట్లు లేకపోవడం వలన రోడ్డుకి ఇరువైపులా వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేయడంతో కొనుగోలు నిమిత్తం కొనుగోలుదారులు వాహనాలతో దుకాణాల వద్ద నిలబడి ఉండటంతో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదే ప్రదేశంలో గతంలో నలుగురు ప్రణాలు కోల్పోయిన సంఘటనలో ఆరు నెలల పసిపాప కూడా ఉంది ఈ ఘటన పూర్తిగా మరవకముందే మరో సంఘటన జరగడం దురదృష్టకరం రోడ్డు ప్రమాదానికి కారణం అవుతున్న సమస్యను గుర్తించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు కృషి చేయాలని దివి ప్రజానీకం కోరుతున్నారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారు



**నందిగామ, జూన్ 16, మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం పత్రిక ప్రకటన ద్వారా ఆరోపణలు ఖండిస్తూ కేంద్రీయ విద్యాలయం, 100 పడకల ఆసుపత్రి, శివాలయం పునర్నిర్మాణ పనుల కోసం ఒక్క రూపాయి నిధులు విడుదల చేయకుండా, కనీసం ఒక్క సెంటు స్థలం కూడా కొనుగోలు చేయకుండా, ఒక ఇటుకైనా పెట్టకుండానే అన్నీ పూర్తయినట్లు మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని మీరొక దారుణమైన ప్రయత్నం చేశారు.తానా సభలు అనేవి ఎన్నారై సోదరులు తమ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే ఒక స్వచ్ఛమైన సాంస్కృతిక వేదిక అని, అవి ప్రధానంగా పెట్టుబడులు తీసుకురావడానికి ఉద్దేశించినవి కాదని సామాన్యులకు కూడా తెలిసిన విషయమే. ఈ విషయంపై మీ వ్యాఖ్యలు మీ అజ్ఞానాన్ని తెలియజేస్తున్నాయి.జగనన్న కాలనీల" పేరుతో స్థలాలను మెరక చేయడానికి, ఎకరానికి 5 లక్షలకు పైగా గ్రావెల్ తోలకాల బిల్లులు పెట్టుకుని కోట్లాది రూపాయలు దండుకున్న మీ అక్రమాలు ప్రజలందరికీ తెలిసినవే. ఆ సందర్భంగానే మీకు "వసూల్ బ్రదర్స్" అన్న ముద్దు పేరు వచ్చిందన్న వాస్తవం కూడా మీకు విదితమే. ఆ జగనన్న కాలనీలకు తరలించిన కోట్లాది రూపాయల గ్రావెల్‌కు ఒక్క కొనుగోలు బిల్లు కూడా ఈనాటికీ సమర్పించలేదన్నది కఠోర వాస్తవం. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా విచారణ ప్రారంభం కాబోతోందిబీ మీ అక్రమాలకు తగిన శిక్ష పడే రోజు ఆసన్నమైంది.ఇక ఉపాధి హామీ పథకం కార్మికురాలి మరణంపై మీరు కనబరిచిన అంతులేని ఆవేదన అద్భుతమైన నటన మాత్రమే. ఆ దురదృష్టకర మరణానికి కారకులైన రెండు కుటుంబాల వారు సముచిత రీతిలో సర్దుబాటు చేసుకున్నారు. ఆ మరణానికి కారణమైన వాస్తవ పరి స్థితులు, నేపథ్యం అక్కడి స్థానికులతో పాటు మీకు తెలు సు అయినా ఆ మరణం నుండి రాజకీయలబ్ధి పొందాల నుకోవడం మీ నీచ నైజాన్ని తెలియజేస్తుంది.మరణాలను రాజకీయం చేయడం, శవ రాజకీయాలతో భవిష్యత్తు నిర్మించుకోవడం అనేది నేడు వైసిపి పార్టీ ఎజెండాగా మారిన విషయాన్ని ప్రజలందరూ గుర్తించారు. ఆ విషయాన్నే మీరు కూడా అనుసరిస్తున్నారు.జగన్మోహన్ రెడ్డి కూడా ఎక్కడ శవాలు కనబడితే అక్కడ మాత్రమే ప్రత్యక్షం అవడం, శవాల చుట్టూ తిరగడమే ప్రతిపక్ష పాత్రగా మార్చడం, చివరికి పరామర్శల పేరుతో కార్యకర్తలను కారుతో తొక్కించుకుంటూ వెళ్లి, శవాలను రోడ్డు పక్కకి లాగి పడేసి వెళ్లిన దారుణ వాస్తవాలను ప్రజలంతా లైవ్‌లో చూస్తూనే ఉన్నారు.మీ నీచ రాజకీయాలకు ప్రజలు చెప్పుతో కొట్టిన రీతిగా బుద్ధి చెప్పినా మీకు మార్పు రాకపోవడం దురదృష్టకరం అన్నారు. ఎన్నికలలో ఓడిపోయిన వెంటనే రాజీనామా చేస్తా అని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఆ ప్రకటన మరిచి నెలకోసారి నియోజకవర్గానికి విజిటింగ్ ప్రొఫెసర్లా వచ్చి విమర్శలు చేయడం సిగ్గుచేటు. ముందుగా మీ పదవికి మీరు ప్రకటించినట్లు రాజీనామా చేస్తే మాత్రమే విమర్శించే అర్హత ఉంటుందని గ్రహించండి.మీ వ్యవహార శైలితో రాబోయే ఎన్నికల్లో కనీసం పోటీ చేసే అర్హతను కూడా కోల్పోయారన్నది వాస్తవం.ఇలాంటి నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరిస్తున్నాం అన్నారు.



## నిరంతర గాల్వనైజింగ్ లైన్‌ను ప్రారంభించిన ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా (ఏఎం/ఎన్ఇండియా) గుజరాత్‌లోని హజీరాలోని తన ఫ్లాగ్‌షిప్ ప్లాంట్‌లో కొత్త, అత్యాధునిక నిరంతర గాల్వనైజింగ్ లైన్ (సీజీఎల్)ను ప్రారంభించింది. ఈ పరిణామం ఏఎం/ఎన్ ఇండియాను ఆధునిక సీజీఎల్ లైన్ సామర్థ్యం కలి గిన భారతదేశంలోని ఏకైక కంపెనీగా చేసింది. ఇది అభివృద్ధి చెందుతున్న వాహన వినియోగాలకు అసాధారణ భద్రత, మన్నిక, స్థిరత్వానికి అవస రమైన విధంగా 1180 మెగాపాస్కల్స్ వరకు బలం స్థాయిలతో అడ్వాన్స్‌డ్ హై-స్ట్రెంత్ స్టీల్ ను ఉత్పత్తి చేయగలదని ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దిలీప్ ఊమెన్ తెలిపారు. వికసిత్ భారత్ 2047 దార్శనికత వైపు ముందుకు సాగుతున్నప్పుడు దేశానికి అవస రమైన అత్యుత్తమ ఉత్పత్తులను అందించడానికి తాము కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు.

## సిగ్‌ను సమర్పిస్తున్న రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్




**విజయవాడ మేజర్ న్యూస్ :** యూనివర్సల్ మ్యూజిక్ గ్రూప్ తో కలిసి బ్రాండ్ ఫ్లాగ్ షిప్ మ్యూజిక్ ఐపీ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ కింద కొత్త శ్రేణితో మళ్లీ వస్తోంది. ఇది మెలోడీ, హిప్ హాప్ ను కలిపే ఒక ప్రత్యేకమైన రూపం. పెహలే జైసీ బాత్ నహీ, హుడీ, మొహబ్బత్, ఇంతిహాన్ వంటి ట్రాక్స్ విజయవంతమైన తరువాత, ప్లాట్ ఫాం ఇప్పుడు ఈ సీజన్లో నిఖిత గాంధీ, డైనో జేమ్స్ నటించిన తమ మొదటి ఒరిజినల్ సిగ్ ను విడుదల చేసింది. గత మూడు సంవత్సరాలుగా వివిధ యువ కేంద్రాల్లో అత్యంత ఉత్సాహవంతమైన ఆన్-గ్రౌండ్ అనుభవాలతో ప్రేక్షకులను ఆకర్షించిన తరువాత, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ దాని రెండవ సీజన్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ తో తిరిగి వచ్చింది. బ్రాండ్ యొక్క లివింగ్ ఇట్ లార్జ్ స్ఫూర్తిని సంబరం చేసుకునే సౌండ్ ట్రాక్స్. భారతదేశపు సంగీత పరిస్థితిని పునర్నిర్వచించడాన్ని కొనసాగించడానికి శైలుల్ని, వాయిస్ లు, సంస్కృతులను మిశ్రమం చేస్తోంది. జనరేషన్ లార్జ్ ఒరిజినల్ సౌండ్ ను సృష్టిస్తోంది.

## శామ్‌సంగ్ ఇండియా ఎం9, ఎం8, ఎం7 స్మార్ట్ మానిటర్లపై ప్రారంభ ఆఫర్లు

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, తన నూతన స్మార్ట్ మానిటర్‌ల శ్రేణిని విడుదల చేసింది. ఈ ఆఫర్ ఈ నెల 7 నుంచి 20 వరకు అందుబాటులో ఉంటుంది. ఇందులో భాగంగా రూ. 3,000 వరకు తక్షణ పొదుపును పొందవచ్చు. ఈ సిరీస్‌లో ఫ్లాగ్‌షిప్ 4కె క్యూడీ-ఓఎల్ఈడీ మానిటర్ ఎం9, తాజా మోడల్ ఎం8, స్మార్ట్ పనితీరుతో మెరుగుపరచిన ఎం7 వేరియంట్లు ఉన్నాయి. వీటన్నింటిలోనూ ఆధునిక ఏఐ సామర్థ్యాలు ఉండటంతో, వినియోగదారులు ఒకే పరికరంలో వీక్షణ, వర్క్, గేమింగ్ అనుభవాలను సులభంగా ఆస్వాదించవచ్చు.

## నరసింహారావు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**పామర్రు జులై 16 మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్ పాలశీతల కళ్యాణ మం డపంలో బుధవారం జరిగిన కాగిత నరసింహారావు పెద్దకర్మ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మండపాక శంకర్ బాబు, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ శిక్షణ కేంద్రం శంకుస్థాపన పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 46 ఎకరాల్లో నూతనంగా నిర్మించబోతున్న పోలీస్ శిక్షణ కేంద్ర నిర్మాణ పనులకు గురువారం రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, గౌరవనీయ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుండడంతో అక్కడి శంకుస్థాపన పనులను జిల్లా ఎస్పీ  ఆర్.గంగాధరరావు, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు.

## అక్రమ ఇసుక టిప్పర్లకు జరిమానా



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు టిప్పర్లకు రూ.40వేలు జరిమాన విధించారు. బుధవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు టిప్పర్లను డిఎస్పి విద్యా శ్రీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో అడ్డగించి తాసిల్దార్‌కి నాగమల్లేశ్వరరావుకి అప్పగించగా ఒక్కొక్క టిప్పరుకు పదివేల రూపాయలు చొప్పున నాలుగు టిప్పర్లకు రూ.40 వేలు చలానా కట్టించినట్లు చెప్పారు. ఈ విధంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను అడ్డగించి సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## పి4 విజయవంతం అయ్యేందుకు సహకరించండి



**పెదపారుపూడి జులై 16 మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పి4 పథకం విజయవంతం కావడానికి మండలంలోని ముఖ్య నాయకులు సహకరించాలని పెదపారుపూడి ఎంపీడివో జె. విమాదేవి కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల తెదేపా అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో మండలం లోని బిసి నాయకులతో సమావేశం నిర్వహించారు. పీ4 క్రింద మండలంలో బంగారు కుటుంబాలతో మ్యాప్ చేయబడిన మార్గదర్శకుల జాబితాను ఈ నెల 25 వ తేదీ లోపు అన్ని గ్రామాల్లో గ్రామసభలు జరిపి సోషల్ ఆడిట్ నిర్వహించడం జరిగితుందని, మండలంలోని మార్గదర్శకులు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా నాయకులు గ్రామాల్లో సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి వంగా శ్రీనివాస్, నాయకులు మసిముక్కు రాంబాబు, దానబోయిన వెంకట నారాయణ, గోగం రామారావు, గొరిపర్తి శ్రీనివాసరావు, జాజుల శివ ప్రసాద్, నాగనబోయిన శ్రీనివాసరావు, సన్నాల అశోక్ కుమార్, కొడవళ్ల వెంకటేశ్వరరావు, కొమ్మా నాగరాజు, సాయల నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంటల బీమా చేయించుకోవాలి




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని వేణుతురుమిల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎల్ సునీల్ మాట్లాడుతూ మండలం లోని ప్రతి రైతు పంటల భీమా చేయించుకోవాలన్నారు. క్రాప్ లోన్ తీసుకున్న రైతులుకు సంబందిత బ్యాంకులు పంటల భీమా క్రింద ప్రీమియం చెల్లింపులు చేస్తారని, కాబట్టి క్రాప్ లోన్ తీసుకొని ప్రతి రైతు వరి పంటకు ప్రతి ఎకరాకు రూ.830/- దగ్గర్లోని సి ఎస్ సి సెంటర్ కి వెళ్లి ప్రీమియం చెల్లించి రసీదు తీసుకొవలెనని తెలిపారు. పంటల భీమా చేయించుకోవటం వలన ప్రకృతి విపత్తుల వలన పంట నష్టం వాటిల్లినప్పుడు పంట నష్టం సంభవిస్తే పంట నష్ట పరిహారం పొందాలంటే పంటల భీమా తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యశ్వంత్ రాజా, విఏఏ, పశుసంవర్ధక శాఖ అధికారులు,గ్రామ పెద్దలు పలువురు రైతులు పాల్గొన్నారు.

# క్షయ రహిత జిల్లా దిశగా అధికారుల కృషి అభినందనీయం






**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 16, మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధి నివారణ, నియంత్రణ పట్ల ప్రజల్లో సరైన అవగాహన కల్పించడంతో పాటు జిల్లా వైద్యాధికారులు, సిబ్బంది తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని సెంట్రల్ టీబీ డివిజన్ బృంద సభ్యులు పేర్కొన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ టీబీ డివిజన్ బృంద సభ్యులు బుధవారం విజయవాడలో పర్యటించారు. ఏపీఐఐసీ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వ్యాధి నిర్ధారణ, వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఇచ్చే మందులు, వ్యాధి బారినపడకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అవగాహన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్ధార్థ వైద్య కళాశాలలోని సీడీఎస్‌టీ-టీబీ ల్యాబ్‌ను సందర్శించి అక్కడి సేవలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య పరీక్షల నిర్వహణ, సరైన చికిత్స, నిక్షయ్ పోషన్ యోజన పథకం ద్వారా వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర వివరాలను జిల్లా వైద్యాధికారులు కేంద్ర బృందానికి వివరించారు. నిక్షయ్ మిత్రల ద్వారా పౌష్టికాహార కిట్ల పంపిణీ వివరాలను తెలియజేశారు. ప్రతిగ్రామంలో పర్యటించి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పర్యటనలో భాగంగా కేంద్ర బృంద సభ్యులు నిక్షయ్ మిత్రాలతో మాట్లాడారు. వాసవ్య మహిళా మండలి.. అపోలో టైర్స్ హెల్త్‌కేర్ సెంటర్ మద్దతుతో చికిత్స పొందుతున్న రోగులకు ఆహార కిట్లను పంపిణీ చేశారు. టీబీ చాంఫియన్లతో సంభాషించి వారిని పతకాలతో సత్కరించారు. కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు డా. భావనీసింగ్ కుశ్వహ, డి.ధర్మారావు, గంగాధర్ దాస్‌తో పాటు రాష్ట్ర టీబీ అధికారి డా. టి.రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరి చేత భీమా చెల్లించేలా అవగాహన కలిగించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పై ప్రత్యేక దృష్టిసారించి పంటలు వేసిన రైతులందరి చేత భీమా చెల్లించేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లను ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుండి క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కృష్ణా నది పరివాహక ప్రాంతం లో ఉందన్నారు. జిల్లాలో కురిసే వర్షాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురిసినప్పుడు కృష్ణా నదికి వరదలు వచ్చి వరద నీరు సముద్రానికి వెళ్లాలంటే జిల్లా మీదుగానే ప్రవహించాల్సి ఉంటుందన్నారు. అప్పుడు పంటలన్నీ మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వరదలు వచ్చి పంటలు మునిగితే పంటల బీమానే రైతులను ఆదుకుంటుందన్నారు. వంట నష్టం వచ్చినప్పుడు రైతులు బాధపడే కంటే ముందుగానే జాగ్రత్తపడి బీమా చెల్లించడం ఎంతో శ్రేయస్కరం అన్నారు. జిల్లాలో కేవలం 46 మంది రైతులు మాత్రమే పంటల బీమా చేసుకోవడం చాలా ఆశ్చర్యం గా ఉందన్నారు. ఇందులో పంటల బీమా పై రైతులకు సమాచారం లోపం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు.గత ఏడాది సంభవించిన బుడమేరు వరదలను గుర్తు చేస్తూ రైతులు మేల్కొనేలా బ్యాంకు మేనేజర్లు, వ్యవసాయ అధికారులు, సహాయకులు జాగృతి పరచాలన్నారు. బ్యాంకు కంట్రోలింగ్ అధికారులు వారి పరిధిలోని బ్యాంక్ శాఖల మేనేజర్లు, టాటా బీమా కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రుణాలు పొందుతున్న రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటల బీమా ఉందనే విషయం తెలియజేసి వారు పంటల బీమా ప్రీమియం చెల్లించేలా చొరవ చూపాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, ఏడి మణిధర్, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి,పలువురు బ్యాంకు మేనేజర్లు, ఏడీలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో కేసులకు శాశ్వత పరిష్కారం






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మధ్యవర్తిత్వంతో కక్షిదారులు తమ కేసులకు శాశ్వత పరిష్కారం పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గుట్టాల గోపి కోరారు. బుధవారం సాయంత్రం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దేశం కోసం మధ్యవర్తిత్వం చట్టపరమైన అవగాహన ప్రచార కార్యక్రమం నగరంలోని జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు 1కే నడక ర్యాలీ నిర్వహించారు.ప్రతి సమస్యకు పరిష్కారం.. మధ్యవర్తిత్వంతో సాధ్యం,మధ్యవర్తిత్వం..వివాదాలకు ముగింపు, పరిష్కారం కోసం పోరాడకండి.. మధ్యవర్తిత్వం ద్వారా చర్చించండి, ప్రతి సమస్యకు పరిష్కారం. మధ్యవర్తిత్వంతో సాధ్యం వంటి పలు నినాదాలు చేసుకుంటూ నడక ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో సాయిబాబా గుడి వద్ద ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు 90 రోజుల మధ్యవర్తిత్వ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీనిపై ప్రజలకు గత వారం రోజులగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని ఆయన వివరిస్తూ కోర్టుకు సంబంధించిన అన్ని రకాల కేసులను మధ్యవర్తిత్వం ద్వారా శాశ్వత పరిష్కారం పొందవచ్చని, దీనికి కక్షిదారులు వారి న్యాయవాదులను సంప్రదించి రాజీ కుదుర్చుకోవచ్చన్నారు. రాజీ చేసుకోవడం ద్వారా ఇరువురు గెలిచినవారవుతారని, దీని ద్వారా సమయం, డబ్బు ఆదావుతుందని అన్నారు. ఒక్కసారి రాజీ పడిన కేసుకు అది శాశ్వత పరిష్కారం అని, మరలా అప్పిలుకు వెళ్ళే అవకాశం లేకుండా ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం కోసం జిల్లాలోని అన్ని కోర్టుల్లో శిక్షణ పొందిన దాదాపు 60 మంది మధ్యవర్తులు ఉన్నారని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 90 రోజుల మధ్యవర్తిత్వ ప్రత్యేక కార్యక్రమం ద్వారా సెప్టెంబర్ మాసం వరకు ఈ సదుపాయం పొందవచ్చని, అయితే తర్వాత కాలంలో కూడా ఎప్పుడైనా మధ్యవర్తిత్వం ద్వారా తమ కేసులకు శాశ్వత పరిష్కారం పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో 9వ అదనపు జిల్లా న్యామూర్తి ఎస్ సుజాత, 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి బి బాబు నాయక్, పోక్సో కోర్టు జిల్లా న్యాయమూర్తి జి వెంకటేశ్వర్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కేవీఎల్ హిమబిందు, అదనపు సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ యుగంధర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి సాయి సుధ, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు, న్యాయవాదులు, శిక్షణ పొందిన మధ్యవర్తులు, పారాలీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ వల్లూరుపాలెం లక్ష్యంగా హెల్పింగ్ హాండ్స్ సేవా కార్యక్రమాలు



**తోట్లవల్లూరు జులై 16 మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా మండల పరిధిలోని వల్లూరుపాలెం గ్రామంలో స్వచ్ఛ వల్లూరు పాలెం పేరుతో గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని నిర్వహించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయడంతో పాటు నూతనంగా మొక్కలు నాటారు. వల్లూరుపాలెం వంతెన దగ్గర నుంచి జిల్లా పరిషత్ హైస్కూల్ వరకు కరకట్ట రోడ్డును శుభ్రపరచి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, ఉమ్మడి కృష్ణాజిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు రామినేని వెంకట కుటుంబ నరసింహారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ఆచంట కోటేశ్వరరావు, వల్లూరుపాలెం నీటి సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ రవీంద్రబాబు, లంక వెంకటేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడే వాసు, ప్రధాన కార్యదర్శి ధూపాటి వాసుబాబు, మక్కిన శివ సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మూడే శివశంకరరావు, పాముల శ్రీనివాసరావు, అరవపల్లి సురేష్, బడుగు రవిప్రసాద్, చిట్టిబొమ్మ వెంకటశివరావు, గడ్డం పద్మారావు, కూరపాటి సుధీర్, షేక్ అహ్మద్, వాడపల్లి సమీర్, ఏమినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన ప్రింటర్ను అందిస్తామని హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపాటి స్వరాజ్యలక్ష్మి, వ్యాయామ అద్యాపకులు కె.ఎం. మణి లకు హామీ ఇచ్చారు. తమ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత, పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చింతపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు.

# ఎస్.ఆర్.జి.ఈ.సి.లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఫలవంతం





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఉచిత వైద్య శిబిరం నేటితో ముగిసింది. బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏ.ఏ.ఎన్.ఎం. & వి.వి.ఆర్.ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ అనుబంధ విద్యాలయాలైన శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, ఫార్మసీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి దృష్టి దోష లేదా లోప సంబంధిత రుగ్మత లపై స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించిన విదితం. ఈ కార్యక్రమంలో సుమారు 4200 మంది అవసరార్థం కంటి పరీక్షలను చేయించుకుని కంటి వైద్య నిపుణుల ద్వారా వైద్య సంబంధిత సలహాలు, సూచనలు పొందారు. సుమారు 20 మందికి శుక్ల, రెటీనా సంబంధిత సమస్యలు ఉన్న వారిని, మరో 20 మందిని లాసిక్ ఆపరేషన్‌లకు గుర్తించి శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ నిమిత్తం సిఫార్సు చేసినట్లు శంకర కంటి ఆసుపత్రి పి.ఆర్.ఓ. పుసులూరి కాళీ ప్రసాద్ తెలిపారు. ఉన్నత విద్యను అందించడంతో పాటుగా విద్యార్థులకు వైద్య సంబంధిత విషయాలపై అవగాహన కల్పించే విధంగా బొప్పన శరత్ గోపాల్ ఫౌండేషన్ చొరవతో కళాశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, విచ్చేసిన ఫౌండేషన్ సభ్యులు బొప్పన కిషోర్, వి.సీతారాంలను కళాశాల ప్రిన్సిపాల్ ఇన్ ఛార్జ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి తెలియజేశారు. కంటి వైద్య శిబిరం పై విశేష స్పందన వచ్చిందనీ, అందుకు సహకరించిన శంకర కంటి ఆసుపత్రి బృంద సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆద్యంతం ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.నవీన్ కుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మత్తి శివ శంకర్, పి.ఆర్.ఓ. చాగంటి శ్రీనివాసరావు పర్యవేక్షించారు. డాక్టర్ వి.నవీన్ కుమార్ వందన సమర్పణతో వైద్య శిబిరం ముగిసింది.

# సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమాలలో ఎమ్మెల్యే కుమార్ రాజా





**పమిడిముక్కల జులై 16 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సుపరిపాలన – తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పమిడిముక్కల మండల పరిధిలోని పలు గ్రామాలలో స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు మేళ తాళాలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ముందుగా మండలంలోని గోపువానిపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అధికారంలో లేకుండా ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. అదే స్ఫూర్తితో ఉండాలని ఎప్పటికీ గ్రామం తెలుగుదేశం పార్టీ కంచుకోటగా మిగలాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామ గౌరవాన్ని, కుటుంబ గౌరవాన్ని, పార్టీ గౌరవాన్ని నిలబెడుతూ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే గత ఏడాదికాలంగా తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, మహిళలతో ఆయన మాట్లాడుతూ అందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదు అంటూ ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో రోడ్ల అభివృద్ధి, ఇతర పథకాలు గూర్చి కూడా ఆయన వారికి వివరించారు. అనంతరం తాడంకి, మర్రివాడ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ గ్రామాల్లో కూడా ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకుంటూ ఇప్పటివరకు తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. ఏడాది కాలంలోనే గ్రామాలలో పలు రోడ్లను నిర్మించడం జరిగిందని, మిగిలిన రోడ్లను కూడా త్వరలోనే సిసి రోడ్లుగా మారుస్తామని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు. వ్యక్తిగత సమస్యలు, ఇతర గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ముందుగా స్థానిక నాయకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం లభించిన పక్షంలో నేరుగా తనను సంప్రదించాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు తెలుగు మహిళ జిల్లా అధికార ప్రతినిధి మైనేని ఇందిర, మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, చాట్ల రమేష్ తదితరులతోపాటు ఆయా గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ కమిటీల కన్వీనర్లు, పలువురు నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్సీ రుణాలు మంజూరు చేయాలి



**ఏ.కొండూరు, జూలై 16, మేజర్ న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేయాలని దళిత నాయకులు బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ తేనేటి ఇమ్మానుయేల్ అన్నారు. మండలంలోని గొల్లమందల గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎస్సీలకు న్యాయం చేస్తారని నమ్మకంతో కూటమిప్రభుత్వాన్ని గెలిపించారని గతంలో టిడిపి ప్రభుత్వం ఎస్సీలకు ఏ విధంగా రుణాలు మంజూరు చేశారో మరల అదే విధంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. చర్మ కార్మికులకు, నిరుద్యోగ యువతకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి వారి జీవనోపాదులు మెరుగు పరిచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గతంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో రుణాలు మంజూరు చేయాలని వినతిపత్రం కూడా అందించినట్లు ఇమ్మానియేల్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పలు రకాల పథకాలు అర్హులైన నిరుపేద ప్రజలకు అందిస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారం




**మొవ్వ (జూలై 16) మేజర్ న్యూస్:** మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారానికి జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థల ఆదేశాలతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మొవ్వ కోర్టు న్యాయమూర్తి స్వర్ణలత వోల్గా మార్క బుధవారం పేర్కొన్నారు. దీనిలో భాగంగానే మొవ్వలో బైక్ ర్యాలీ నిర్వహించారు. న్యాయస్థానంలో నిరంతరం జరిగే మధ్యవర్తిత్వ కార్యక్రమంలో వివాహ సంబంధ మైనవివాదాలు, ప్రమాద, చెక్ బౌన్స్, భూముల పంపకాలు తదితర కేసులు పరిష్కరించుకోవచ్చునని ఆమె సూచించారు. బైక్ ర్యాలీలో ఆమెతో పాటు న్యాయస్థాన పర్యవేక్షకురాలు సావిత్రి, న్యాయస్థానం సిబ్బంది, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, ఎం.ఎల్.ఎస్.సి స్టాఫ్ ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే డే సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందికి సత్కారం



**గుడ్లవల్లేరు జూలై 16 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీలో నమస్తే డే లో భాగంగా బుధవారం పారిశుద్ధ్య సిబ్బందిని మండల అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపిడిఓ (ఈఓపిఆర్డీ) ఎజెఎల్ నరసింహా రావు సత్కరించారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వ ర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025లో పాల్గొన రండి మన గ్రామాన్ని దేశ స్థాయిలో ముందుంచుదాం అంటూ షాపులలో పోస్టర్స్ అంటించారు. ఎస్ఎస్‌జి లో భాగముగా పోస్టర్ ని ముఖ్య కూడలిలో అంటించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధిద్దాం!



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జూలై 16 :** గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ పరిధిలో సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని బుధవారం వ్యాపార, వర్తక షాపుల యజమానులకు తెలియజేయటం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది దుర్గారావు, శ్రీనివాసరావు, నాగరాజు, పవన్, హర్షిత తదితరులు షాపుల వద్దకు వెళ్ళి, సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ నిషేధం చేయాలని కోరుతూ, వాడేవారిపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శతాధిక వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామానికి అరటిలంక ప్రాంతానికి చెందిన శతాధిక వృద్ధురాలు మైనేని సీతామహాలక్ష్మి(103) మంగళవారం సాయంత్రం మృతి చెందినది అని కుటుంబ సభ్యులు తెలిపారు సీతామాలక్ష్మి అనారోగ్యానికి గురై తుది శ్వాస విడిచింది ఆమెకు ముగ్గురు కుమారులు ఉన్నారు

## అధ్యాపక పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న గణిత శాస్త్రం(మాథ్స్) అధ్యాపక పోస్టుకు అతిథి అధ్యాపక ప్రాతిపదికగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ జి.ఝాన్సీతెలిపారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఎంఎస్సీ గణిత శాస్త్రం కనీసం 50 శాతం మార్కులు పొందిన అభ్యర్థులు ఈ పోస్టుకు అర్హులని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 18 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కళాశాల నందు అందజేయాలని,ఇంటర్వ్యూలు 19 వ తేది ఉదయం 10 గంటల నుంచి కళాశాల ఆవరణలో నిర్వహించబడతాయని తెలిపారు.

## స్విమ్మింగ్ పోటీలకు కాకతీయ సీబీఎస్ఈ విద్యార్థులు



**నందిగామ, జూలై 16, మేజర్ న్యూస్:** విజయవాడలో మున్సిపల్ సిమ్మింగ్ పూల్‌లో జిల్లా సిమ్మింగ్ సెలక్షన్స్ నిర్వహించారు.ఈ సెలక్షన్ లో నందిగామ కు చెందిన కాకతీయ సీబీఎస్సీ విద్యార్థులు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలను ఈనెల 19.20 తేదీలలో 10 జూనియర్ అండ్ సబ్ జూనియర్ స్విమ్మింగ్ ఛాంపియన్ పోటీలను స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు విశాఖపట్నంలో నిర్వహించడం జరుగుతుంది. గ్రూప్ 2వి భాగం నుండి ఎస్ కీర్తన,వై లిఖిత్, గ్రూప్ 3విభాగమున కే వినయ్ ఎంపిక అయ్యారు.ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులందరకి కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ కాపా రవీంద్రనాథ్,భారతి డైరెక్టర్స్ కాపా కార్తికేయ, స్ఫూర్తి, సుష్మ, ప్రిన్సిపల్ సత్యమూర్తి,మేనేజర్ కోటేశ్వరరావు ఉపాధ్యాయుల బృందం, కోచ్ గోపీచంద్ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## హార్టికల్చర్ పై బండిపాలెంలో రైతులకు అవగాహన




**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** జగ్గ య్యపేట మండలం బండి పాలెం గ్రామంలో వ్యవసాయ కార్య క్రమాలు ప్రారంభమైన తరుణంలో బండిపాలెం పంచాయతీ సెక్రెటరీ బాణావత్.జగ్గయ్య ఆధ్వర్యంలో రైతులకు హార్టికల్చర్ పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెమలి వెలిసిమ్మ పంచాయతీ కార్యదర్శి జగ్గయ్య సచివాలయ సిబ్బంది పెద్దలు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కవుతరం హైస్కూల్లో ఘనంగా ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని కవుతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బుధవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధి అవకాశాల కోసం విద్యార్థులు నైపుణ్యతను అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు రజినీ కుమారి కోరారు. వ్యావహారిక విద్యపై ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రుక్మిణి నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యా ప్రాముఖ్యతతోపాటు చేతి పనులకు కూడా సమానమైన ప్రాధాన్యత ఉండాలని వివరించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మోడళ్ల ప్రదర్శనతో పాటు, చిన్న ఉపన్యాసాలు,, నైపుణ్య ప్రదర్శనలు ఈ దినోత్సవంనాడు ప్రత్యేకతను సంతరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ అదాని స్మార్ట్ మీటర్ల దోపిడి పై ప్రజా ఉద్యమం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై విద్యుత్తు భారాలు మోపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి సామాన్యులకు అండగా ఉండాలంటే ప్రజా ఉద్యమాల ద్వారానే సాధ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పేర్కొన్నారు. విద్యుత్ చార్జీల పెంపుదల వ్యతిరేక ఐక్య ప్రజా వేదిక ఆధ్వర్యంలో మచిలీపట్నం బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్లెం. వెంకటేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి లింగం ఫిలిప్ అధ్యక్షత వహించారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలను దోచుకుంటున్న విధానంపై వై.ఎన్ మాట్లాడుతూ తమిళనాడు, కేరళ,పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఒప్పుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజల దురదృష్టం కొద్దీ తెలుగుదేశం, జనసేన, వైసిపి పార్టీలు మోడీకి సాగిలపడి ప్రజల ప్రయోజనాలను తుడిచి పెట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలకు తలుపులు బార్లా తెరుస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వం అదానీ నుంచి ముడుపులు తీసుకుని 25 సంవత్సరాల ఒప్పందంతో లక్ష కోట్ల భారాన్ని ప్రజలపై మోపినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం, రేపు మేము అధికారంలోకి వస్తే ఒప్పందాలను రద్దు చేస్తామని చెప్పిన మాట నిజం కాదా?అని ప్రశ్నించారు. నేడు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు మర్చిపోయి కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విధానాలను శిరసావహించి స్మార్ట్ మీటర్ల బిగింపుకు రాష్ట్రంలో అనుమతించడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. విద్యుత్ బారాలపై ప్రజా వేదిక రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక జిల్లాలోని అన్ని మండల కమిటీలలో, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజలతో మమేకమై స్మార్ట్ మీటర్ల బిగింపుకు వ్యతిరేకంగా చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఎజూలై 17- 22 తేదీల మధ్య సదస్సులు నిర్వహణ, ఎ23- 29 తేదీల మధ్య ఇంటింటి ప్రచారం సంతకాల సేకరణ కార్యక్రమం, -జులై 30 ఆగస్టు 4 తేదీల మధ్య వీధి సమావేశాలు, ప్రదర్శనలు, ఆగస్టు 5వ తేదీన విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజనల్కార్యాదర్శి. జి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వం నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకోవాలని చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు అండగా స్మార్ట్ మీటర్లు వ్యతిరేక ఉద్యమంలో, ఎల్ఐసి ఉద్యోగులు కిందిస్థాయి సిబ్బంది పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లను రాష్ట్రంలో బిగించకుండా చేపట్టే ఉద్యమంలో భాగంగా ప్రజా వేదిక రూపొందించిన తీర్మానాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం. నారాయణరావు ప్రవేశపెట్టగా రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వివిధ పక్షాల సభ్యులు చేతులెత్తి మద్దతు తెలియజేశారు. జిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు, టైలర్స్ అసోసియేషన్ మచిలీపట్నం నగర అధ్యక్షులు రామాంజనేయులు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి నాయకులు చీకటి రాజేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, సిఐటియుజిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం కన్వీనర్ చిరువోలు జయరావు, ట్రాన్స్పోర్ట్ కార్మికుల సంఘం నాయకులు మద్రపు పోలినాయుడు, ఐద్వా మచిలీపట్నం నగర కమిటీ నాయకురాలు మద్రపు పద్మావతి, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా నాయకులు కెవి గోపాలరావు తదితరులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.

# బీసీల సంక్షేమానికి రూ.47 వేల కోట్ల నిధులు కేటాయింపు : యార్లగడ్డ



**గన్నవరం(హనుమాన్ జంక్షన్), జూలై 16, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి 47,456 కోట్ల నిధులు కేటాయించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం బాపులపాడు మండలం బండారు గూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ ఇంటింటి ప్రచారం నిర్వహించి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలతో రూపొందించిన కరపత్రాలను, గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు తగిన గౌరవం ఇచ్చి గుర్తింపు తెచ్చింది తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. నామినేటెడ్ పదవుల్లో 34 శాతం బీసీలకు కేటాయించడంతోపాటు, చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రోత్సాహంతో నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది బీసీ నాయకులు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎదిగారని గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. రాబోయే నాలుగేళ్లలో నిరుద్యోగ యువతకు అన్ని రంగాల్లో స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతుల్ని చేయాలని పిలుపునిచ్చారు. రూ. 17 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును, రూ. 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ. 23.94 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, రూ. 20.80 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండేటి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బేతాళ మాణిక్యాలరావు, మూల్పూరి సాయి కళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, గుండపనేని ఉమా వరప్రసాద్, ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, పోలింగ్ బూత్ ఇన్చార్జ్ లు పొనుగుమాటి చంటి బాబు, పామర్తి ప్రభాకరావు, రాజులపాటి నాగరాజు, బేతాళ రాంబాబు, ఆరేపల్లి వెంకటేశ్వరావు, కొల్లాబత్తిన నరేంద్ర, బల్లవరపు దావీదు, జొన్నలగడ్డ బాలకృష్ణ, వీరంకి రామారావు, కొండేటి సత్యనారాయణ, గండేపూడి నితీష్, మొవ్వ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి సమస్యలపై అవగాహన ఉండాలి



**నందిగామ, జులై 16, మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి సమస్యలపై అవగాహన వుండాలని నందిగామ ఎస్సై అభిమన్యు పేర్కొన్నారు. నందిగామ సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో చైతన్య ఏసి కళాశాల క్యాంపస్ నందు మహిళ భద్రత, శక్తి యాప్ వాడకంపై, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శక్తి యాప్ ఉపయోగాలు %-% అత్యవసర పరిస్థితుల్లో మహిళలు 112 లేదా శక్తి యాప్ ద్వారా సత్వరంగా పోలీసులను సంప్రదించగలిగే విధానం, లొకేషన్ ఆధారంగా స్పందన వ్యవస్థ ఎలా పనిచేస్తుందో వివరించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై చట్టపరమైన చర్యలు %-% విద్యాసంస్థల పరిధిలో జరిగే వేధింపులకు పోలీసులు ఎలా స్పందిస్తారో, బాధితులు ఎలా ఫిర్యాదు చేయాలో వివరించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలు %-% యువతను టార్గెట్ చేస్తూ పెరిగిపోతున్న మాదకద్రవ్య దుర్వినియోగం, శారీరక%-%మానసిక నష్టాలు, భవిష్యత్తుపై దుష్ప్రభావాలు గురించి చక్కటి అవగాహన కల్పించారు. ఈగిల్ టీం కృషి %-% పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు, మద్యం దుకాణాల వద్ద నిఘా, అనుమానాస్పద వ్యక్తుల తనిఖీలు, యువతకు భద్రత కల్పించడంలో ఈగిల్ టీం చేసే ప్రత్యేక దౌత్యం వివరించారు. సైబర్ క్రైం అవగాహన %-% సోషల్ మీడియా ద్వారా వేధింపులు, ఫేక్ ఐడీల ద్వారాచేసే మోసాలు, సైబర్ బలవంతకరణ (సైబర్ బ్లాక్ మెయిల్), వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పారు. సహాయ నంబర్లు,పోలీసు సపోర్ట్ %-% 100, 112,, 1930హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యత, ఎప్పటికప్పుడు ఉపయోగించగలిగే విధంగా వాటిని సేవ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు పెద్దఎత్తున పాల్గొని, ప్రశ్నల ద్వారా చురుకుగా స్పందించారు. చివరగా, శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసి ఉపయోగించే విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించి

# పెద్దాయనా.. టిఫిన్ బాగుందా?





**ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది?**

**అన్న క్యాంటీన్ లబ్దిదారులతో కలెక్టర్ లక్ష్మీశ మాటామంతీ**

**గాంధీనగర్ అన్న క్యాంటీన్‌ను సందర్శించిన కలెక్టర్**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జులై 16, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్న క్యాంటీన్లలో నిర్వహణ పరంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ గాంధీనగర్‌లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి కార్యకలాపాలను పరిశీలించారు. అల్పాహారం కోసం క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడి క్యాంటీన్ సమయానికి తెరుస్తున్నారా? ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది? ఏమైనా ఫిర్యాదులున్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు పరిశుభ్రమైన స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు పరిశీలించారు. అన్న క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అపరిశుభ్రత అనేది మచ్చుకైనా కనిపించకూడదని సిబ్బందికి స్పష్టం చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడంలో ఉన్న ఆనందం మరెక్కడా లభించదని, ఇలాంటి మంచి కార్యక్రమంలో భాగమవుతూ నిబద్ధతతో సేవలందించాలని సిబ్బందికి సూచించారు.

ప్రతి క్యాంటీన్‌లోనూ అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని, లబ్ధిదారుల నుంచి తీసుకుంటున్న ఫీడ్‌బ్యాక్‌ను నిరంతరం విశ్లేషిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# చీటీల పేరుతో కోట్లాది రూపాయలు బాధితులకు కుచ్చు టోపి

## ఉపాధ్యాయుడా లేక నయ వంచకుడా?



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** కోట్లాది రూపాయల చీటీల పేరుతో స్వాహా చేసి విధుల నుండి బహిష్కరించబడిన ఉపాధ్యాయుడిని విద్యాశాఖ అధికారుల అండదండలతో విధుల్లోకి తీసుకోవడం బాధితులు అసహనం చెందుతున్నారు. బుధవారం మండల కేంద్రమైన ఘంటసాలలో జరిగిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడుతూ గత సం" మార్చిలో జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెరా సుల్తానా ఘంటసాలలో ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న గద్దె శ్రీనివాసరావును విధుల నుండి బహిష్కరించారు. సంవత్సరం పాటు కనిపించకుండా వెళ్లిన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును విధుల్లోకి తీసుకోవడం పట్ల బాధితులు విద్యాశాఖ పై పూర్తి అవునమ్మకం ఏర్పడిందని ఆవేదన చెందారు. రూ. 9 కోట్లు వందలాదిమందికి నగదు ఇవ్వాల్సి ఉండగా వాటిపై విద్యా శాఖకు ఫిర్యాదు చేయగా, వారిని విధుల నుండి బహిష్కరించడం జరిగిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు దృష్టికి తీసుకువెళ్లామని, తక్షణమే ఉపాధ్యాయుడు గద్దె శ్రీనివాసరావును శాశ్వతంగా విధుల నుంచి బహిష్కరించాలని బాధితులు కోరారు. బాధితులు డబ్బులు అడగడానికి వెళ్తే ఉపాధ్యాయుడు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు దోనేపూడి అహోబల రావు, వడ్లమూడి ప్రసాదరావు, పోతన వెంకటేశ్వరరావు, వేమూరి వెంకటేశ్వరరావు, తలసిల రంగారావు, గౌరిపర్తి రాజేష్, కే.కేశవ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధిలో పేదలకు ఆర్థిక భరోసా



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. అనారోగ్యం బారిన పడి వైద్య చికిత్సలు చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తక్షణం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ (సీఎం రిలీ ఫ్ ఫండ్) చేయూతగా నిలుస్తుందని తెలిపారు. విజయవాడ పార్లమెంట్ నియోజవకర్గ పరిధిలో 46 మందికి రాష్ట్ర ప్రభుత్వం సీ.ఎమ్.ఆర్.ఎఫ్ నుంచి మంజూరు చేసిన రూ.56.28 లక్షలు చెక్కులు, ఎల్.వో.సి పత్రాలను ఎంపీ కేశినేని శివనాథ్ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన వడ్లపల్లి చెన్నకేశవ్వరరావు కి రూ.1.50 లక్షలు, బండి దావీదు పిచ్చియ్య రూ.95,537లు, అప్పిల్లి పద్మావతి రూ.1.30 లక్షలు, జాస్తి మోహన మురళీధర్ రూ.72,295, బలగాని శ్రీవాణి రూ.5.64లక్షలు, గోగిరెడ్డి ఇందు రూ.1.80 లక్షలు, షేక్ మస్తాన్ వలి రూ.69, 331, సాధినేని తులసమ్మ రూ.2.13 లక్షలు, గలం అంజలి రూ.73, 541, గద్దల సురేష్ రూ.77, 250, చెప్పు రాజ రమేష్ రూ.1.57 లక్షలు, కొమ్మినేని సత్య నారాయణ రూ.50 వేలు, సజ్జ రవి రూ.77,063, షేక్ అక్సా రూ.86, 717, ఇంజమ్ సురేంద్ర రూ.85,870, జంపన నాగేశ్వరి రూ.1.09 లక్షలు, కొమ్మినేని వెంకట కృష్ణ రూ.71,716, షేక్ కమాలభీ రూ.71,833, మహ్మద్ ఫైజావుల్లా షరీష్ రూ.30,786, షేక్ సోఫియా రూ.91,150, ఎమ్.వెంకటేశ్వరరావు రూ.24, 292, అడ్డూరి సురేష్ రూ.53, 565, పగిడిపల్లి శ్రీకాంత్ రూ.30, 785, వీరమాచినేని స్వరాజలక్ష్మీ రూ.42,200, ముచ్చుంట్ల సీతారామయ్య రూ.25,530, నాదేళ్ల మహాలక్ష్మీ రూ.45,350, కె.సూరిబాబు రూ.39,438, టి.వెంకటేశ్వరరావు రూ.53,500, క్రాంతి కుమార్ రూ.41,870, కొమరవోలు రమణ రూ.30,600, ఎస్.చాణక్యసిద్దార్ధ రూ.27,341 విలువ గల సీ.ఎమ్.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అలాగే జడ దుర్గా ప్రసాద్ రూ.1.75 లక్షలు, పగడాల నాగేశ్వరి రూ.1.50 లక్షలు, ఎమ్.కాంతమ్మ రూ.60 వేలు, వెన్నపూస చెన్నరెడ్డి రూ.1.75 లక్షలు, చిలుకూరి చిన్న గోపి రూ.60 వేలు, బి.శ్రీనివాసరావు రూ.1 లక్ష, పఠాన్ సుభానీ రూ.1.25 లక్షలు, షేక్ గనీ రూ.1లక్ష, షేక్ బాజీ రూ.1.75 లక్షలు, అకిల్ రూ.2.50 లక్షలు, చంద్రవతి రూ.50వేలు, గజ్జి కుమారి రూ.70వేలు, ఇంటూరి రాంబాబు రూ.1.19 లక్షలు, బి.పాపాయ్య అబ్ర హం రూ.70 వేలు, యర్రంశెట్టి వెంకటేశ్వరరావులకు రూ.8 లక్షలు విలువ గల ఎల్.వో.సి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివ నాథ్ మాట్లాడుతూ తమ కార్యాలయం ద్వారా ఇప్పటి వరకు సుమారుగా రెండు కోట్ల రూపాయలు 168 మంది బాధితులకు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమం ధ్యేయం గా సమ ర్ధవంతంగా పని చేస్తోందన్నారు. బాధితులకు సకాలంలో సీఎంఆ ర్ఎఫ్ చెక్కు లు అందే విధంగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాన్, మంత్రి నారా లోకేష్, బిజెపి నాయకత్వానికి ఎంపీ కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంచి రఘు ప్రవీణ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎమ్. ఫైజాన్ తిరువూరు నియోజవకర్గ జనసేన ఇన్చార్జ్ ఎమ్.శ్రీనివా సరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళిత రత్న) పాల్గొన్నారు.




## పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం నమస్తే

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు బుధవారం ఉదయం కొత్త రాజరాజేశ్వరి పేటలో యాంత్రిక పారిశుధ్య పర్యావరణ వ్యవస్థ కోసం జాతీయ చర్య (నమస్తే) కార్యక్రమంను అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సంక్షేమం కోసం వారికి పీపీఈ కిట్స్, ఆయుష్మాన్ కార్డులు అందజేశారని, వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సోమరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకొండలమ్మను దర్శించుకున్న ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ





**గుడ్లవల్లేరు జూలై 16 మేజర్ న్యూస్ :** మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంకు విచ్చేసిన ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కె. నారాయణరావు శ్రీకొండ లమ్మ అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు జరిపారు. వీరిని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు స్వాగ తం పలికారు. తదుపరి ఆర్చక, ఆశాదిస్వాములు ప్రత్యేక పూజలు జరిపిం చారు. తదనంతరం కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు ఆర్టీసీ ఛైర్మన్ నారాయణరావు న శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదం అందజేశారు. వారి వెంట కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌కు ఘన సత్కారం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా నియమితులైన అవనిగడ్డ టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబును జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లు,వీర మహిళలు ఘనంగా సత్కరించారు. బుధవారం రాజనాల వీరబాబును జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు గాజుల శంకరరావు, కొండవీటి సునీత, అవనిగడ్డ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబెర్ బచ్చు కృష్ణ కుమారి, మత్తి శివ పార్వతి తదితరులు పాల్గొనీ దుశ్యాలువ పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999